www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## మల్టీబ్యాగర్ స్టాక్.. రూ. లక్ష పెడితే కోట్లొచ్చాయ్..



5

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 28 | శనివారం | 22- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### జస్టిస్ ఇంట్లో నోట్ల కట్టలు

## సుప్రీం కీలక ఆదేశాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై ఢిల్లీ హైకోర్టు సీజే నుంచి నివేదిక కోరింది సుప్రీంకోర్టు. కాగా.. వర్మ నివాసంలో అగ్నిప్రమాదం చోటు చేసుకోగా.. మంటలార్పేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బందిక వర్మ నివాసంలో కోట్ల కొద్దీ డబ్బుల కట్టలు బయటపడ్డాయి. సుమారు 50 కోట్ల వరకూ నోట్ల కట్టలు బయటపడ్డాయని ఐటీ వర్గాలు చెబుతున్నాయి. ఇంత మొత్తం

2

## ఎంపీల సంఖ్యతో పాటు రాష్ట్ర హక్కులకు భంగం

తొలిఅడుగు, చెన్నై: కేంద్రం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తున్న తమిళనాడు ప్రభుత్వం అమీతుమీకి సిద్ధమవుతోంది. దీనిపై చర్చించేందుకు ఈనెల 22న పలు రాష్ట్రాల నాయకులతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఒక వీడియోను ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విడుదల చేశారు. 2026 జనాభా స్థాయి ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ



2

## శ్యామలకు కోర్టు కీలక ఆదేశాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో యాంకర్ శ్యామలకు ఊరట లభించింది. శ్యామలను అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అయితే నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగించవచ్చని పోలీసులకు సూచించింది. సోమవారం నుంచి విచారణలో భాగంగా పోలీసుల ఎదుట హాజరు కావాలని.. వారికి సహకరించాలని శ్యామలను

2

### స్పీడందుకున్న విశాఖ

## మెట్రో పనులు




తొలిఅడుగు, విశాఖపట్నం: భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ

2

## రేషన్ కార్డు దారులకు శుభవార్త




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

2

### కొత్త చరిత్ర లిఖించిన

## ఇండియా!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న భారత్.. ఆ మార్క్‌ను సాధించింది. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో కొత్త చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.

2

### వివేకా హత్య కేసు విచారణలో

# సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- నిందితులూ స్పందించాలని ఆదేశం
- వారికి వ్యక్తిగత నోటీసులు పంపేందుకు సునీతారెడ్డికి అనుమతి
- విచారణ 4 వారాలు వాయిదా
- ఏడాదిన్నరగా సీఆర్పీసీ 207 దశలోనే
- హార్డ్‌డిస్కుల్లో పత్రాలు ఓపెన్ కావడం లేదంటూ నిందితుల అడ్డుపుల్లలు
- వెంటనే ట్రయల్ ప్రారంభించాలి
- ఆమె తరఫు న్యాయవాది అభ్యర్థన





తొలిఅడుగు, హైదరాబాద్ : మాజీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసు విచారణలో తీవ్ర జాప్యం ఎందుకు జరుగుతోంది.. ట్రయల్ ప్రారంభం కాకపోవడానికి కారణాలు ఏంటో సమాధానం చెప్పాలంటూ తెలంగాణ హైకోర్టు సీబీఐకి నోటీసులు జారీచేసింది. ఈ వ్యవహారంలో నిందితులు సైతం స్పందించాలని స్పష్టం చేసింది. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరి (అప్రూవర్), శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిలకు వ్యక్తిగతంగా నోటీసులు పంపేందుకు వివేకా కుమార్తె, పిటిషనర్ సునీతారెడ్డికి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. వివేకా

2

## హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కర్ణాటక అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన చేపట్టారు. అసెంబ్లీలో సీడీలను ప్రదర్శించారు. నేతల హనీట్రాప్ వెనుక ఉన్నది ఎవరో తేల్చాలని డిమాండ్

2


## రేవంత్‌తో హరీష్‌రావు భేటీ

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శుక్రవారం) అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీష్‌రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్



హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు.

## తక్కువ వడ్డీకి రుణాలివ్వండి!



తొలిఅడుగు, హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీని కోరారు. సూక్ష్మ

2

## పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు



### గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు

తొలిఅడుగు, గుంటూరు : వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్

2

# జస్టిస్ ఇంట్లో నోట్ల కట్టలు సుప్రీం కీలక ఆదేశాలు

ఎవరివన్న దానిపై కూడా దర్యాప్తు జరపాలని సుప్రీం ధర్మాసనం నిర్ణయించింది. ఈ నెల 14న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో మంటలు వ్యాపించాయంటూ ఆయన కుటుంబసభ్యులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పుతున్న సమయంలో ఒక రూంలో మొత్తం డబ్బుల కట్టలు ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. మంటల్లో దాదాపు ఐదారు కోట్లు కూడా దగ్ధమైనట్లు తెలుస్తోంది. అయితే మిగిలిన మొత్తం డబ్బుల కట్టలను ఫైర్ సిబ్బంది ఫోటోలు తీసి ఇన్‌చార్జికు పంపించగా.. ఆయన ఢిల్లీ కమిషనర్‌కు పంపినట్లు సమాచారం. వెంటనే ఢిల్లీ కమిషనర్ ఈ ఫోటోలను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాకు పంపించారని.. ప్రధాని దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా ఆ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న మోదీ దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి ఎఫ్ఐఆర్‌ను నమోదు అయినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ డబ్బులు తనవి కాదంటూ జస్టిస్ వర్మ కూడా బుకాయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ విషయంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం స్పందించి ఆయన్ను మరో హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇంత పెద్ద వ్యవహారంలో బదిలీ మాత్రమే సరిపోదని, ఆయనను వెంటనే రాజీనామా చేయాలని ఆదేశించాలని కొలీజియంలోని కొంతమంది సభ్యులు పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అయితే రాజీనామా చేసేందుకు యశ్వంత్ వర్మ నిరాకరించినట్లు సమాచారం. ఓ న్యాయమూర్తి వద్ద ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు దొరకడం న్యాయచరిత్రలో, న్యాయవర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై అంతర్గత విచారణకు సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ఎంపీల సంఖ్యతో పాటు రాష్ట్ర హక్కులకు భంగం

మొదటిపేజీ తరువాయి

మొదలైతే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం దెబ్బతింటుందని, ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించే మాత్రమే కాదని, అన్ని రాష్ట్ర హక్కుల భంగం గురించని స్టాలిన్ అందులో పేర్కొన్నారు. అందువల్లే దీనిపై తాము తొలిసారి గళం వినిపించినట్టు చెప్పారు. "ప్రతిపాదిత డీలిమిటేషన్ అనేది భారతదేశ సమాఖ్య వ్యవస్థ పునాదులను కదిలించేస్తుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి గండికొడుతుంది. ఇది ఉద్దేశపూర్వకంగా కొన్ని రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నం. జనాభా వృద్ధిని అరికట్టి జాతీయ ప్రగతికి పాటుపడిన రాష్ట్రాలను దెబ్బతీసే యత్నం" అని స్టాలిన్ అన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను తమిళనాడు ప్రభుత్వం తొలుత వ్యతిరేకించిందని, రాష్ట్రంలోని 58 పార్టీలు అన్ని విభేదాలను పక్కనపెట్టి ఒక్కటయ్యాయని చెప్పారు. ఇది ప్రస్తుతం ఒక జాతీయ ఉద్యమంగా మారిందని అన్నారు. దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి ఇది నాంది అని అన్నారు. కాగా, పునర్విభజన అంటూ జరిగితే 1971 జనాభా లెక్కల ప్రకారం జరగాలని డీఎంకే మార్చి 5న చెన్నైలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తీర్మానించింది. అవసరసమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. పునర్విజన నష్టాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో 22న చెన్నైలో జరిగే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

# హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి

చేశారు. మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాలు చేశారు. నిజనిజాలు ప్రజలకు తెలియని పట్టుబట్టారు. మంత్రులు రాజన్న , సతీష్ జర్కిహొలి తమపై హనీట్రాప్ కుట్ర జరిగిందని అసెంబ్లీలో గురువారం(మార్చి 20) ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. మరోవైపు కాంట్రాక్ట్‌ల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సభలో బీజేపీ ఎమ్మెల్యేలు తమ ఆందోళనను కొనసాగించారు. బిల్లు ప్రతులను అసెంబ్లీలో చింపేశారు. దీంతో పరిస్థితిని అదుపు చేయడానికి స్పీకర్ మార్షల్స్‌ను రప్పించారు. విపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై సీఎం సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీట్రాప్ బాధితుల్లో అన్ని పార్టీల నేతలు ఉన్నారని, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి కమిటీతో దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చినప్పటికి సభలో ఆందోళన చేయడం దారుణమన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు ముఖ్యమంత్రి.

# పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు

మొదటిపేజీ తరువాయి

రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కొత్త చరిత్ర లిఖించిన ఇండియా!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో అధికారిక అకౌంట్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "హిస్టారికల్ మూమెంట్. భారతదేశం 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించింది! అత్యాధునిక సాంకేతికత, సమర్ధవంతమైన పద్ధతులతో, మేము ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన, బాధ్యతాయుతమైన మైనింగ్ నిర్వహించాం. ఈ విజయం మా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఉపయోగపడుతుంది. అలాగే ఆర్థిక వృద్ధికి కూడా తోడ్పడుతుంది. ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశం గ్లోబల్ ఎనర్జీ లీడర్‌గా ఎదిగే మార్గంలో ఉంది. దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా పనిచేస్తున్న బొగ్గు రంగం, అంకితభావంతో పనిచేసే శ్రామిక శక్తికి మంత్రి హృదయపూర్వక అభినందనలు. ఈ మైలురాయిని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి, నిబద్ధతకు కృతజ్ఞతలు" అంటూ రాసుకొచ్చారు.

# స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు

ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో ఇవాళ(శుక్రవారం) మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని అన్నారు.

గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు.

ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# రేషన్ కార్డు దారులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి

పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు.

# శ్యామలకు కోర్టు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి



ఆదేశించింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు కేసు నమోదు అయింది. ఈ కేసులో సుమారు 11 మందిపై కేసులు నమోదు అయితే..వారందరిని పోలీసులు విచారణకు పిలుస్తున్నారు. దీంతో శ్యామల సైతం విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ ఈ విచారణకు యాంకర్ శ్యామల గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో యాంకర్ శ్యామల హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ కేసులో తనపై నమోదైన %ఖీ×=%ను క్వాష్ చేయాలని శ్యామల ఆ పిటిషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. అనంతరం పైవిధంగా యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టు కీలక సూచన చేసింది. మరోవైపు బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్స్ చేసిన చాలా మంది ప్రముఖులను పోలీసులు విచారణకు పిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు.. బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ చేసి ఆత్మహత్యకు పాల్పడిన కేసులపై పోలీసులు దృష్టి సారించారు. ఈ ఏడాదిలో 15 మంది బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకున్నట్లు గుర్తించారు.

ఆ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 15 కేసులు నమోదయ్యాయి. దీంతో బెట్టింగ్‌లో చిక్కుకుని ఆత్మహత్యల కేసులను పోలీసులు వెలికితీస్తున్నారు. ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగులపై ఆధారాలను సైతం పోలీసులు సేకరిస్తున్నారు. ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగ్ యాప్స్‌ను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమైయ్యారు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను పోలీసులు నిందితులుగా చేర్చారు.

# సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు

హత్య కేసుకు సంబంధించి నాంపల్లి సీబీఐ కోర్టులో ఇంతవరకు ట్రయల్ ప్రారంభం కాలేదని.. ఏడాదిన్నరగా సీఆర్పీసీ 207 (నిందితులకు ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలు అందజేయడం) దశలోనే ఉందని పేర్కొంటూ సునీతారెడ్డి గత నెలలో పిటిషన్ దాఖలు చేశారు. ఇది తొలుత న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ఎదుట విచారణకు వచ్చింది. ప్రజాప్రతినిధుల కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని ఇప్పటికే నమోదైన సుమోటో పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం పర్యవేక్షిస్తున్నందున.. ఈ వ్యాజ్యాన్నీ అక్కడికే బదిలీ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో ఈ పిటిషన్ శుక్రవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. సునీతారెడ్డి తరఫున న్యాయవాది ఎస్.గౌతమ్ వాదనలు వినిపించారు. 'సీబీఐ సమర్పించిన హార్డ్‌డిస్కుల్లో 13 లక్షల పత్రాలుంటే.. అవి ఓపెన్ కావడం లేదని నిందితులు అడ్డుపుల్లలు వేస్తున్నారు. రోజుకు కొన్ని చొప్పున సీబీఐ కోర్టులో ఫైళ్లు ఓపెన్ చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఏడేళ్లయినా ట్రయల్ ప్రారంభం కాదు' అని తెలిపారు. ఈ వ్యవహారంలో మీ ప్రధాన అభ్యర్థనేంటో చెప్పాలని ధర్మాసనం అడిగింది.

# తక్కువ వడ్డీకి రుణాలివ్వండి!

నీటిపారుదల రంగానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారమిక్కడ సీఎం రేవంత్‌రెడ్డితో షాజీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సహకార సంఘాలను బలోపేతం చేయాలని, కొత్తగా మరికొన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస)ను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలన్నారు. ఐకేపీ, గోదాములు, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి.. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యం పెంచేందుకు సహకరించాలని సీఎం కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు పథకాల నిధులు మార్చి 31లోగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా నాబార్డు పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్ల నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని రేవంత్ సూచించారు.

# రాశి ఫలితాలు



మేషం : వృత్తి వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులతో విందు వినోదాది కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగస్థులకు ఆశించిన స్థాన చలనాలున్నవి. ఆకస్మిక ధనలాభ సూచనలున్నవి. ఇంటా బయట బాధ్యతలు సమర్ధంగా నిర్వహిస్తారు.

వృషభం : బంధువులతో స్వల్ప వివాదాలు ఉంటాయి. దూరప్రయాణాలలో మార్గ అవరోదాలు కలుగుతాయి. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఉద్యోగులు అధికారుల ఆగ్రహానికి గురవుతారు. ఇంటాబయట సమస్యలు చికాకు పరుస్తాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

మిధునం : చిన్ననాటి మిత్రుల సహాయంతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన వ్యవహారాలలో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతులు పెరుగుతాయి. దూరపు బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

కర్కాటకం : వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. దైవ చింతన పెరుగుతుంది. ఉద్యోగమున అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. సన్నిహితుల నుంచి ఆశించిన ధన సహాయం అందుతుంది. నిరుద్యోగ ప్రయత్నాలు సానుకూలమవుతాయి.

సింహం : ఉద్యోగస్తులకు విధుల్లో సమస్యలు తప్పవు. కీలక వ్యవహారాలలో స్వంత ఆలోచనలు అమలు చెయ్యడం మంచిది. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. బంధు వర్గంతో విభేదాలు కలుగుతాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నవి.

కన్య : నిరుద్యోగ ప్రయత్నాలు అంతగా ఫలించవు. దూర ప్రయాణ సూచనలున్నవి. స్థిరస్తి ఒప్పందాలలో అవాంతరాలు కలుగుతాయి. ఉద్యోగులకు సహోద్యోగులతో మాటపట్టింపులు కలుగుతాయి. చేపట్టిన పనులు మందగిస్తాయి. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి.

తుల : ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు మరింత అనుకూలంగా సాగుతాయి. సోదరులతో స్థిరస్తి వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి.

వృశ్చికం : వ్యాపారాలు ఆశించిన రీతిలో రాణిస్తాయి. సమాజంలో ప్రముఖుల నుండి వివాదాలకు సంభందించి కీలక సమాచారం అందుతుంది. ఉద్యోగులకు జీతభత్యాల విషయంలో శుభవార్తలు అందుతాయి. చేపట్టిన పనుల్లో మరింత పురోగతి సాధిస్తారు. మిత్రుల నుంచి వివాహ శుభకార్య ఆహ్వానాలు అందుతాయి.

ధనస్సు : కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు ఉంటాయి. వ్యాపారాలు కొంత నిరుత్సాహ పరుస్తాయి. ముఖ్యమైన పనులు మందగిస్తాయి. నిరుద్యోగులు మరింత కష్టపడాలి. వాహన కొనుగోలు ప్రయత్నాలు వాయిదా వేస్తారు. ఉద్యోగులకు పని ఒత్తిడి పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల వలన మానసిక సమస్యలు కలుగుతాయి.

మకరం : ఇతరులపై వృత్తి వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ధన వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు అదనపు పనిబారం పెరుగుతుంది. స్థిరస్తి వ్యవహారాలలో తొందరపాటు నిర్ణయాలు చెయ్యడం మంచిది కాదు.

కుంభం : ఉద్యోగమున సమస్యలు అధిగమించి ధైర్యంగా ముందుకు సాగుతారు. సన్నిహితుల నుండి కీలక విషయాలు సేకరిస్తారు. నూతన వ్యాపార ప్రారంభానికి పెట్టుబడులు అందుతాయి. ధనాదయ మార్గాలు పెరుగుతాయి. సంతానానికి నూతన విద్యా ఉద్యోగవకాశాలు లభిస్తాయి.

మీనం : నిరుద్యోగ ప్రయత్నాలు కలసిరావు. ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహ పరుస్తాయి. వ్యాపారాలలో భాగస్థులతో చిన్నపాటి వివాదాలు కలుగుతాయి. నూతన ఋణ ప్రయత్నాలు చెయ్యకపోవడం మంచిది. నూతన కార్యక్రమాలు ప్రారంభానికి అవరోధాలు కలుగుతాయి. కుటుంబ సభ్యులతో పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటారు.

# ఒప్పో ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్స్

తొలిఅడుగు డెస్క్ : స్మార్ట్‌ఫోన్స్ తయారీ సంస్థ ఒప్పో ఇండియా.. మార్కెట్లోకి సరికొత్త మిడ్-రేంజ్ ఫోన్లను తీసుకువచ్చింది. ఒప్పో ఎఫ్29 5జీ, ఒప్పో ఎఫ్29 ప్రో 5జీ పేరుతో ఈ స్మార్ట్‌ఫోన్స్‌ను విడుదల చేసింది. దేశంలోని అన్ని రకాలైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ఈ ఫోన్ల ను ఐపీ66, ఐపీ68, ఐపీ69 ప్రమాణాలతో తీసుకువచ్చినట్లు ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సావియో డిసౌజా వెల్లడించారు. బెంగళూరులోని ఎస్‌జీఎస్ (సొసైటీ జనరల్ డి సర్వియలెన్స్)లో ఈ ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్ల ఐపీ ప్రమాణాలను పరీక్షించినట్లు పేర్కొన్నారు. దుమ్ము ధూళి, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోవటంతో పాటు వర్షంలో తడిచినా, నీటిలో పడినా రక్షణ కల్పించేలా ఈ స్టాండర్డ్స్ ఉంటాయని ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలోని ప్లాంట్‌లో ఈ స్మార్ట్‌ఫోన్స్ ఉత్పత్తి చేస్తున్నట్లు డిసౌజా పేర్కొన్నారు. ఒప్పో ఎఫ్27 సిరీస్ తీసుకువచ్చిన సమయంలో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని, ఎఫ్29 సిరీసకు అదే స్థాయిలో స్పందన వస్తుందని అంచనా వేస్తున్నట్లు డిసౌజా తెలిపారు. ఈ నెల 27 నుంచి ఎఫ్29 5జీ మోడల్, ప్రో మోడల్ ఏప్రిల్ 1 నుంచి మార్కెట్లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఫీచర్లు: ఈ రెండు స్మార్ట్‌ఫోన్స్‌ను 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ-అమోలిడ్ స్క్రీన్‌తో ఒప్పో తీసుకువచ్చింది. ఇందులో ఎఫ్29 ప్రో 5జీ.. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ చిప్ ప్రాసెసర్‌తో తీసుకురాగా ఎఫ్29 5జీని క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 6 జెనరేషన్ 1 ప్రాసెసర్‌తో తీసుకువచ్చింది. 50ఎంపీ ప్రైమరీ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఈ ఫోన్ల ప్రత్యేకతలు. వేరియంట్స్: ఒప్పో ఎఫ్29 5జీ.. 8జీబీ రామ్‌ం128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.23,999గా ఉండగా 8జీబీం256 జీబీతో కూడిన ఫోన్ ధర రూ.25,999గా ఉంది. కాగా ఎఫ్29 ప్రో 5జీ రూ.27,999 (8జీబీం128జీబీ), రూ.29,999 (8జీబీం256జీబీ), రూ.31,999 (12 జీబీం256జీబీ)ధరతో అందుబాటులో ఉండనుంది.




# ప్రపంచ వృద్ధికి అమెరికా పోటు

తొలిఅడుగు :వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న అనిశ్చితి ఆర్థిక విధానాలు, టారీఫ్‌ల పెంపు ప్రపంచ దేశాల వృద్ధి రేటును దెబ్బతీస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ వెల్లడించింది. అమెరికా వాణిజ్య యుద్ధంతో 2025లో ప్రపంచ వృద్ధి రేటు 2.3 శాతానికి పడిపోనుందని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 0.3 శాతం తగ్గనుందని అంచనా వేసింది. అమెరికా వేగంగా పెంచుతోన్న సుంకాలు ప్రపంచ వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఫిచ్ తన 'గ్లోబల్ ఎకనామిక్ అవుట్‌లుక్'లో తెలిపింది. 2024లో గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ 2.9 శాతం పెరిగనుందని తొలుత అంచనా వేసిన ఈ సంస్థ.. డిసెంబర్‌లో 2.6 శాతానికి కుదించింది. అమెరికా వాణిజ్య యుద్ధం ఎంత వరకు తీసుకెళ్లేది ఇప్పుడే చెప్పలేమని పేర్కొంది. యూరప్ సహా ఇతర దేశాలపై యుఎస్ వేస్తోన్న సుంకాలు దెబ్బకొస్తున్నాయని తెలిపింది. 2026లో గ్లోబల్ వృద్ధి మరింత తగ్గి 2.2 శాతానికి పరిమితం కావొచ్చని హెచ్చరించింది. ఈ ఏడాది అమెరికా జిడిపి రేటుకు 1.1 శాతం కోత పెట్టి.. 1.7 శాతానికి పరిమితం చేసింది. 2024లో 2.8 శాతం వృద్ధిని నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల వృద్ధి తగ్గనుందని ఫిచ్ పేర్కొంది. అయితే జపాన్ మాత్రం 2024లో 0.1 శాతం వృద్ధిని నమోదు చేయగా.. 2025లో 1.1 శాతం వృద్ధి సాధించనుందని తెలిపింది. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత 2024-25లో 6.3 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. 2025-26లో 6.5 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. ఇది ఆర్‌బిఐ అంచనా 6.7 శాతం కంటే తక్కువ కావడం గమనార్హం. అమెరికా వాణిజ్య విధానాలు ప్రధాన సవాళ్లుగా నిలువనున్నాయని పేర్కొంది. వినియోగదారుల విశ్వాసం తగ్గిందని పేర్కొంది. దీంతో వాహన అమ్మకాల్లో తగ్గుదల చోటు చేసుకుంటున్న విషయాన్ని ఫిచ్ గుర్తు చేసింది. 2024-25లో భారత జిడిపి 6.4 శాతానికి పరిమితం కావొచ్చని ఇటీవల ఎన్ఎస్ఒ అంచనా వేసింది. ఇది నాలుగేళ్లలోనే అత్యంత కనిష్ట స్థాయి. ఇంతక్రితం 2023-24లో జిడిపి 8.2 శాతం పెరిగింది. 2024-25లో 6.6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ ఇటీవల అంచనా వేసింది. దీంతో పోల్చితే ఫిచ్ తాజా అంచనాలు మరింత ఆందోళన కలిగించే అంశం.




# దేశంలో పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక పన్ను విధిస్తున్న రాష్ట్రం...

తొలిఅడుగు డెస్క్ : దక్షిణాది రాష్ట్రాలు అత్యధికంగా అమ్మకపు పన్ను వసూళ్లను కలిగి ఉన్నాయి. దాదాపు 30 శాతం. దీని తరువాత ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ ఇది 22 శాతం, 26 శాతం మధ్య ఉంటుంది. పశ్చిమ భారతదేశంలో ఈ సంఖ్య 25 నుండి 29 శాతానికి చేరుకుంటుంది. దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఆయా రాష్ట్రాలు పన్ను విధిస్తుంటాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ట్యాక్స్ ఉంటుంది. మరీ మీ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్‌పై ఎంత పన్ను విధిస్తున్నారో తెలుసా? దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతానికి పెట్రోల్, మద్యంపై పన్ను భిన్నంగా ఉంటుంది. రాష్ట్రాలు తమ సౌలభ్యం, అవసరాలను బట్టి పన్నులను పెంచుతూ లేదా తగ్గిస్తూనే ఉంటాయి. దక్షిణ భారత రాష్ట్రాలు పన్ను చెల్లింపులలో అత్యధిక వాటాను కలిగి ఉన్నాయి. ఇది దాదాపు 30 శాతం. దీని తరువాత ఉత్తర భారత రాష్ట్రాలు ఉన్నాయి. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం.. దేశంలో పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక పన్నులు విధించే రాష్ట్రాలలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇక్కడ పెట్రోల్‌పై 35.20 శాతం వ్యాట్, డీజిల్‌పై 27 శాతం వ్యాట్ విధిస్తుంది. దీని తరువాత కేరళ ఉంది. ఇక్కడ పెట్రోల్‌పై 30.08 శాతం అమ్మకపు పన్ను, లీటరుకు రూ.1 అదనపు అమ్మకపు పన్ను, 1 శాతం సెస్, లీటరుకు రూ.2 సామాజిక భద్రతా సెస్ విధిస్తుంది.



# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

తొలిఅడుగు డెస్క్ : నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు.

మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే.

నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం..

# జానపద సినీ కథానాయకుడు

తొలిఅడుగు డెస్క్ : తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు.తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నారదుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన ‘లవకుశ’ సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర “అనగనగా ఒక రాకుమారుడు”. తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన ‘నిర్దో షి’ (1951), ‘ప్రతిజ్ఞ’ (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా ‘సప్త స్వరాలు’, ‘గండర గండడు’, ‘ప్రేమ జీవులు’, ‘గుండెలు తీసిన మొన గాడు’ సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో “తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. ‘నారదుడి’ పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పించాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్రల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969)బీ గండర గండడు (1969)బీ ప్రేమ జీవులు (1971)బీ గుండెలు తీసిన మొనగాడు (1974)బీ స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. ‘సప్త స్వరాలు’ ‘గండర గండడు’ వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. ‘ప్రేమ జీవులు’ సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు. ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతం గా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

# సంపాదకీయం

డీలిమిటేషన్‌తో ఎవరికి ప్రయోజనం?

ఉత్తరాన బిజెపి ఎత్తుగడలు నెగ్గినాయి. దేశంలో కొన్ని లౌకిక పార్టీలు చీకటి లోకంలో మగ్గినాయి అన్న గజ్జెల మల్లారెడ్డి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి. తాము చేసే ప్రతీ పనిలో ఏదో ఒక మెలిక పెట్టడం బిజెపికి అలవాటే. ఆ మెలిక కూడా మామూలుగా ఉండదు, దాని ప్రభావం చాలా పెద్దగానే ఉంటుంది. తనకు మాత్రమే ప్రయోజనం చేకూరి, ఇతరులు ఇరుకున పడేసేలా బిజెపి చక్కటి వ్యూహంతో ఇరుకున పెడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూడా అదే పని చేసింది. ఆ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది కానీ అది అమలు అవ్వాలంటే మాత్రం కొన్ని మెలికలు ఉన్నాయి. అది జనాభా గణన, డీలిమిటేషన్. ఈ రెండింటిలో జనాభా గణన అంశాన్ని పక్కనపెడితే డీలిమిటేషన్ ప్రక్రియ మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. జనాభా ప్రాతిపదికన ప్రజాప్రతినిధులు ఉండేలా సీట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఈ డీలిమిటేషన్‌ని తెరమీదకు తీసుకొచ్చారు. అంటే పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలో, ప్రతి ప్రతినిధి సభలో సమాన సంఖ్య లో జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. అయితే ఈ డీలిమిటేషన్ ప్రక్రియని అమలు చేయాలంటే ముందుగా రాజ్యాంగం ప్రకారం జనాభా గణన చేయాల్సి ఉంటుంది. నిజానికి 2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కొవిడ్ మహమ్మారి కారణంగా అది జరగలేదు. మరో విషయం ఏమిటంటే మోడీ ప్రభుత్వం ఇంతవరకూ జనాభా గణన ప్రారంభించలేదు. ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా రేటు చాలా తక్కువ. ఉత్తరాదిన జనాభా గణనీయంగా పెరిగిపోతుంటే దక్షిణాదిలో మాత్రం జనాభా నియంత్రణపై కేంద్రం నిబంధనల్ని పాటిస్తున్నారు. అందుకే జనాభా పెరుగుదల దక్షిణాది రాష్ట్రాల్లో ఒక క్రమంలో ఉంది. మొత్తంగా చెప్పాలంటే దక్షిణాది కన్నా ఉత్తరాది జనాభా ఎక్కువ. ఇలాంటప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియ అనేది ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుస్తుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు ఉండాలన్నది నియమం కాబట్టి ఉత్తరాదిన జనాభా ఎక్కువగా ఉండటంతో అక్కడ సీట్లు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, ఉన్న సీట్లలో కోతపడే ప్రమాదం ఉంది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కింపు తర్వాత కేంద్రం ఖచ్చితంగా చేయాల్సిన పనుల్లో నియోజకవర్గాల పునర్విభజన ఒకటి. జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గాలను విభజించి, సరిహద్దులు గుర్తిస్తారు. అలాగే ఏయే నియోజకవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి ప్రాతినిధ్యం అవసరం ఉందనే లెక్కలు కూడా తేలుస్తారు. పార్లమెంట్ చట్టం ప్రకారం కేంద్రం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ని ఏర్పాటు చేస్తుంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్ ఇందులో సభ్యులుగా ఉంటారు. 1952లో తొలి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1951 జనాభా లెక్కల ప్రకారం 36 కోట్ల 10 లక్షల జనాభాకు 494 లోక్‌సభ స్థానాలను గుర్తించారు. 1963లో రెండో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1961 జనాభా లెక్కల ప్రకారం 43 కోట్ల 90 లక్షల జనాభాకు లోక్‌సభ స్థానాల సంఖ్యను 522కు పెంచారు. అలాగే 1973లో 54 కోట్ల 80 లక్షల జనాభాకు గాను ఆ సంఖ్యను 543 కు పెంచారు. ఆ తరువాత 2002 కూడా మరోసారి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా 1973 నాటి జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, తగ్గించకుండా 543 స్థానాలనే కొనసాగించారు. అంతేకాదు మరో 25 ఏళ్ల వరకు అంటే 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియను చేయరాదని 84వ సవరణ ద్వారా పార్లమెంట్‌లో ఒక చట్టం చేశారు.

1952లో అప్పటి భారత ప్రభుత్వం జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంను తెరపైకి తీసుకొచ్చింది. 1976 తర్వాత ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. కేంద్రం ఆదేశాల ప్రకారమే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను అమలు చేయడంలో చాలా చురుకుగా వ్యవహరించాయి. జనాభా పెరగకుండా చూసుకోవడంలో విజయం సాధించాయి. దీంతో ఉత్తరాది రాష్ట్రాల జనాభాతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల చాలా వరకు తగ్గింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు సాధించిన ఈ విజయమే ఇప్పుడు తమ పాలిట శాపమైంది. ఎందుకంటే జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. ఇది కేవలం లోక్‌సభలోనే కాదు రాజ్యసభలో రాష్ట్రాలకు కేటాయించే రాజ్యసభ సభ్యుల సంఖ్యపై కూడా అంతే ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్‌లో పార్లమెంట్‌లో అన్ని రకాలుగా తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీని వల్ల పార్లమెంట్‌లో తమ డిమాండ్లను వినిపించే అవకాశాలు, హక్కులతో పాటు కేంద్రం ఇచ్చే నిధులను కూడా కోల్పోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 129 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అంటే మొత్తం సంఖ్యలో ఇది కేవలం 24 శాతం మాత్రమే. వాటిలో తెలంగాణ నుండి 17, ఎపి నుండి 25, కేరళ నుండి 20, తమిళనాడు నుండి 39, కర్ణాటక నుండి 28 స్థానాలు ఉన్నాయి. 1951, 1961, 1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలు పెరిగిన తీరు చూస్తే ఇప్పుడున్న జనాభా ప్రకారం ప్రతీ 20 లక్షల మందికి ఒక లోక్‌సభ స్థానం ప్రకారం విభజించే అవకాశం ఉంది. అలా చూసుకుంటే మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుండి 753 కు పెరుగుతాయి. అప్పుడు తెలంగాణకు 3 స్థానాలు పెరిగి 20, ఆంధ్రప్రదేశ్‌కు 3 స్థానాలు పెరిగి 28, తమిళనాడుకు 2 స్థానాలు పెరిగి 41, కర్ణాటకకు 8 స్థానాలు పెరిగి 36 స్థానాలు ఉండగా కేరళకు 1 స్థానం తగ్గి 19 స్థానాలు ఉండనున్నాయి. పెరగబోయే మొత్తం 753 స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా కేవలం 144 మాత్రమే ఉంటుంది. అంటే మొత్తం పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల వాటా ఇప్పటి వరకు ఉన్న 24 శాతం నుండి 19 శాతానికి తగ్గుతుంది. ఇప్పటికే 80 లోక్‌సభ స్థానాలతో ఉత్తరప్రదేశ్ ఎక్కువ స్థానాలు ఉన్న రాష్ట్రంగా నెంబర్‌వన్ స్థానంలో ఉంది. అందుకే కేంద్రం లో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా యుపిలో విజయం ఎంతో ముఖ్యం. 2026 డీలిమిటేషన్ తరువాత యుపిలో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుండి 128కి పెరిగే అవకాశం ఉంది. అదే కానీ జరిగితే ఈ నియోజకవర్గాల పునర్విభజనతో ఎక్కువ లాభం పొందే రాష్ట్రం యుపి అవుతుంది. ఇక ప్రస్తుతం యుపిలో ఎక్కువగా ఏ పార్టీ హవా నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఆ తరువాత ఎక్కువ లాభం పొందే రాష్ట్రాల్లో బీహార్ ఉంటుంది. యుపి తరువాత ఎక్కువ జనాభా ఉన్న బీహార్ లో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 40 నుండి 70కి పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఇప్పుడున్న 48 లోక్‌సభ స్థానాల నుండి 68కి పెరిగే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పుడున్న 29 స్థానాల నుండి 47కు పెరిగే అవకాశం ఉంది.

# ఆల్ టైం రికార్డుకు పుత్తడి పరుగులు..



తొలిఅడుగు డెస్క్ : పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారం. కానీ గత వారం రోజులుగా బంగారం ధరల ఏ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా పరుగులు లంకించుకున్నాయి. రోజురోజుకు రికార్డు స్థాయిలో ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. పసిడి ధరలు దడపుట్టిస్తున్నాయి. రోజురోజుకు రికార్డు స్థాయిలో ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో గురువారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పుతూ రూ.91 వేలను సమీపించింది. గత వారం రోజులుగా బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇక ఈ రోజు (మార్చి 21) కూడా మరికాస్త ఎగబాకిన పుత్తడి 24 క్యారెట్లు తులం రూ.90,670కి చేరింది (గ్రాము ధర రూ.9,067). 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.83,110 (గ్రాము ధర రూ. 8,311) వద్ద కొనసాగుతుంది. ఇక 18 క్యారెట్ల బంగారం 10 గ్రాములుకు రూ.68,001 (గ్రాము ధర రూ.6,800) ధర పలుకుతుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,001 చొప్పున ధరలు పలుకుతున్నాయి. గుంటూరులో లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,001 చొప్పున ధరలు పలుకుతున్నాయి. విజయవాడ, ఖమ్మం వంటి ఇతర ప్రధాన నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాతున్నాయి. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,820, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,260, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,120 చొప్పున ధరలు పలుకుతున్నాయి. కలకత్తాలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. కేరళలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,560 చొప్పున ధరలు పలుకుతున్నాయి.

# మల్టీబ్యాగర్ స్టాక్..
# రూ. లక్ష పెడితే కోట్లొచ్చాయ్..



తొలిఅడుగు డెస్క్ : స్టాక్ మార్కెట్‌లో అనేక మల్టీబ్యాగర్ స్టాక్‌లు ఉంటాయి. కొత్త పెట్టుబడిదారులు కూడా మల్టీబ్యాగర్ స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే, మల్టీబ్యాగర్ స్టాక్‌ను కనుగొనడం అంత సులభం కాదు. ఓపిక, తెలివి చాలా ముఖ్యం. మంచి మల్టీబ్యాగర్ స్టాక్‌లో డబ్బు పెట్టుబడి పెడితే, అది మీకు అనేక రెట్లు రాబడిని ఇస్తుంది. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ జ+ పవర్ �ډ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్. గత 5 సంవత్సరాలలో, జ+ పవర్ డ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ స్టాక్ 10,923 శాతం లాభాన్ని నమోదు చేసింది. మీరు 5 సంవత్సరాల క్రితం ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, నేడు ఈ మొత్తం రూ.1.09 కోట్లకు చేరుకుంది. ఎందుకంటే 2020లో ఈ షేరు ధర కేవలం రూ. 5.85 మాత్రమే, కానీ నేడు ఈ షేరు బిఎస్ఇలో రూ. 654.70 వద్ద ట్రేడవుతోంది. ఈరోజు ఉదయం 11 గంటలకు, కంపెనీ స్టాక్ దీూజులో 1.41 శాతం క్షీణతతో రూ.653.85 వద్ద ట్రేడవుతోంది. ఈరోజు కంపెనీ షేరు రూ.670.80 వద్ద ప్రారంభమైంది, ఇది మునుపటి ముగింపు కంటే 662.50 శాతం ఎక్కువ. గత 25 సంవత్సరాలలో, ఈ స్టాక్ 13,987 శాతం వరకు భారీ రాబడిని ఇచ్చింది. గత ఒక్క సంవత్సరంలోనే ఈ స్టాక్ 35 శాతానికి పైగా రాబడిని ఇచ్చింది. అయితే, గత కొన్ని నెలలుగా ఈ స్టాక్ చాలా అస్థిరతను చూసింది. గత 6 నెలల్లో ఈ స్టాక్ 12.46 శాతం క్షీణించగా.. గత ఒక నెలలో ఈ స్టాక్ 11.37 శాతానికి పెరిగింది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 30.29 శాతం లాభపడింది. 5 సంవత్సరాలలో ఈ స్టాక్ 11078.63 శాతం లాభపడింది. మార్చి 18, 2025న జరిగిన బోర్డు సమావేశంలో కంపెనీ ఒక్కో షేరుకు రూ.1.30 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీని కోసం కంపెనీ మార్చి 22ని రికార్డ్ తేదీగా కూడా నిర్ణయించింది. డివిడెండ్ మీకు ఏప్రిల్ 16, 2025న లేదా ఆ తర్వాత చెల్లించబడుతుంది.

# క్యారెట్, బీట్ రూట్ జ్యూస్ కలిపి తాగితే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్టే..

తాజా పండ్లు, కూరగాయల్లో మంచి పోషకాలుంటాయి. చర్మం మెరవాలంటే పండ్ల రసాలతో పాటు, వెజిటేబుల్ రసాలు కూడా మంచివే. ఇవి ఆరోగ్యంగా వుంచటమే కాక త్వరగా శరీర చర్మంపై ఎఫెక్ట్ చూపుతాయి. ముఖ్యంగా ఎండాకాలంలో ఈ పోషకాలు శరీరానికి ఎంతో అవసరం అవుతాయి. ఈ రసాలను శరీరం అతి త్వరగా పీల్చేసుకుని జీర్ణం చేసుకుంటుంది. రోజువారీ జీవితంలో ఎవరెంత బిజీ షెడ్యూల్ వున్నా తప్పకుండా ఒక్క గ్లాస్ ఈ జ్యూస్ తాగితే శరీరానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎండాకాలంలో చర్మ ఆరోగ్యం కోసమే కాదు.. డీహైడ్రేషన్ దరిచేరకుండా ఉండాలన్నా కూడా మంచి పోషకాలున్న జ్యూసులు తాగడం ఎంతో అవసరం. అందులో బీట్ రూట్ క్యారెట్ ముందువరుసలో ఉంటాయి. దీని రంగులో ఉండే తాజాదనమే ఈ దుంపలో కూడా ఉంటుంది. క్యారెట్‌లో విటమిన్ సి, బీటా కెరోటిన్‌లు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి వృద్ధాప్యం, ముడుతలతో సంబంధం ఉన్న ఫ్రీరాడికల్ చర్యను నిరోధిస్తుండగా, బీటా కెరోటిన్ చర్మ మంటను నివారిస్తుంది. అంతే కాదు, ఫైబర్ అధికంగా ఉండే బౌల్ మూమెంట్‌ని మెరుగుపరిచి, పొట్టను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుతుంది. వృద్ధాప్యఛాయలను దరిచేరనివ్వదు. ఈ సమయంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మినరల్స్ అధికంగా ఉండే ఆహారాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. అప్పుడు ఎండాకాలంలో కూడా ఆరోగ్యంగా ఉండొచ్చు. అందుకు క్యారెట్ రసం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండాకాలం మొదలైందంటే.. సీజన్ మారుతున్న ఈ సమయంలో ఇంట్లో రకరకాల వ్యాధులు కనిపిస్తున్నాయి. ఈ సమయంలో మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవడం చాలా కష్టమైన పని. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వ్యక్తులు తమను తాము బాగా చూసుకోవాలి. మీ రోజువారీ ఆహారంలో కొన్ని ఆహారాలను జోడిరచడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. క్యారెట్లో విటమిన్లు ఎ, బి, ఇ, కాల్షియం, ఫైబర్ ప్రోటీన్ వంటి అనేక పోషకాలు లభిస్తాయి. మరోవైపు, దుంపలలో ఇనుము, సోడియం, పొటాషియం, ఫైబర్ ఉంటాయి. ఇది సహజ చక్కెరలకు కూడా మంచి మూలం. ఈ రెండు కూరగాయల రసాన్ని మిక్స్ చేయడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెప్తున్నారు. బీట్-క్యారెట్ జ్యూస్ శరీరంలో అధిక బరువు పెరగకుండా చేస్తుంది. రోజూ ఒక బీట్-క్యారెట్ జ్యూస్ తీసుకోవచ్చని చెప్పారు. ఇందులో తక్కువ కేలరీలు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది కాబట్టి ఈ జ్యూస్ త్వరగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఈ సమయంలో చాలా మంది కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటారు. వారికి బీట్-క్యారెట్ రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. క్యారెట్ బీట్‌రూట్ రసం వైద్యం కోసం మంచిది. మీకు జీర్ణ సమస్యలు ఉంటే, మీరు సులభంగా ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. మీరు త్వరగా ఉపశమనం పొందుతారు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం గ్యాస్ వంటి సమస్యల నుండి కూడా ఉపశమనం పొందుతుంది. బీట్-క్యారెట్ రసం అధిక



రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం అధిక రక్తపోటును అదుపులో ఉంచుతాయి. నిత్యం తాగితే కొద్దిరోజుల్లోనే కోలుకుంటుందని తెలిపారు. శరీరంలో రక్తం లేని వారికి బీట్-క్యారెట్ జ్యూస్ చాలా మంచిది. ఇది ఇనుము యొక్క మంచి మూలం, ఇది శరీరంలో రక్త లోపాన్ని పూరించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల ఎర్ర రక్త కణాల నిర్మాణం పెరుగుతుంది. ఇది మిమ్మల్ని ఇతర సమస్యల నుండి కూడా కాపాడుతుంది.

## చెప్పులు లేకుండా నడవడం మంచిదేనా..?

నడక ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలిసిందే. కానీ చెప్పులు లేకుండా నడవడం మంచిదా..? లేక బూట్లు ధరించాలా..? అనేది చాలా మంది ఆలోచించే విషయం. చెప్పులు లేకుండా నడవడం కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తే.. బూట్లు రక్షణ కల్పిస్తాయి. అయితే ఏది మంచిది..? నడక అనేది ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలుసు. అయితే చెప్పులు లేకుండా నడవడం మంచిదా..? లేక బూట్లు ధరించడం అవసరమా..? అని చాలా మంది ఆలోచిస్తారు. కొందరికి చెప్పులు లేకుండా నడవడం సౌకర్యవంతంగా ఉంటుంది. మరికొందరికి బూట్లు ధరించడం అవసరమని భావిస్తారు. ఈ విషయంలో సరైన సమాధానం ఒకటే ఉండదు. అది ప్రతి వ్యక్తి పరిస్థితిని బట్టి ఉంటుంది. చెప్పులు లేకుండా నడవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. చెప్పులు లేకుండా నడిచినప్పుడు పాదాల కండరాలు సహజంగా కదులుతాయి. ఇది కండరాలను బలపరచడంలో సహాయపడుతుంది. మన పాదాల్లో ఉండే నరాలు మెదడుకు కీలకమైన సమాచారాన్ని పంపిస్తాయి. చెప్పులు లేకుండా నడవడం వల్ల ఈ నరాలు సక్రియంగా మారి సమతుల్యతను మెరుగుపరుస్తాయి. నడక క్రమంలో తుంటి, మోకాళ్ళపై ఒత్తిడిని తగ్గిస్తుంది. చెప్పులు లేకుండా నడవడం మంచిదే అయినప్పటికీ కొన్ని సమస్యలు కూడా ఉండొచ్చు. కఠినమైన ఉపరితలాలపై వేడి, పదున్నైన వస్తువులపై నడవడం వల్ల గాయాలు జరుగవచ్చు. అలాగే ఎక్కువసేపు బహిరంగ ప్రదేశాలలో చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలకు ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. శరీరం అలవాటు పడటానికి కొంత సమయం పట్టవచ్చు. మొదట్లో నొప్పి లేదా అసౌకర్యం కలగవచ్చు. బూట్లు పాదాలను రక్షించడం కోసం తయారయ్యాయి. ఇవి పాదాలను పదున్కైన వస్తువులు, వేడి ఉపరితలాలు నుండి కాపాడుతాయి. బూట్లలో ఉన్న ఆర్చ్ సపోర్ట్, కుషనింగ్, షాక్ అబ్జార్ష్న్ కీళ్ళపై ఒత్తిడిని తగ్గిస్తాయి. కఠినమైన ఉపరితలాలపై నడుస్తున్నప్పుడు ఇవి మంచి రక్షణ ఇస్తాయి. అలాగే బూట్లు పాదాలకు మురికిని, బ్యాక్టీరియాలను చేరకుండా ఆపుతాయి. బూట్లు ఉపయోగించడం మంచిదే అయినప్పటికీ వాటి వల్ల పాదాల కండరాలు బలహీనపడతాయి. ఎక్కువ సేపు బూట్లు ధరించడం వల్ల కండరాలు బలాన్ని కోల్పోతాయి. సరిగ్గా సరిపోని బూట్లు, హై హీల్స్ వంటి వాటి వల్ల పాదాలపై ఒత్తిడి పెరిగి గాయాలు కలగవచ్చు. ఇది మీ నడక పరిస్థితులకు, పాదాల ఆరోగ్యానికి ఆధారపడి ఉంటుంది. మృదువైన ఉపరితలాలపై చెప్పులు లేకుండా నడవడం పాదాల ఆరోగ్యానికి మంచిది. కఠినమైన లేదా ప్రమాదకరమైన ఉపరితలాలపై బూట్లు ఉపయోగించడం అవసరం. కాబట్టి రెండు నడక రకాల మధ్య సమతుల్యత కలిగి ఉండటం ఉత్తమం.




## వేసవిలో మిమ్మల్ని కూల్‌గా ఉంచే చల్లని పానియాలు..

మండే ఎండల్లో జనాలు శీతల పానియాలు తాగి కాస్త ఉపశమనం పొందుతుంటారు. అయితే ఆరోగ్యానికి హాని తలపెట్టే రసాయనాలు కలిపిన కూల్ డ్రిరక్స్ తాగే బదులు ఈ కింది సహజ పానియాలు తాగారంటే ఆనందంతో పాటు ఆరోగ్యం కూడా మీ సొంతం. వేసవి మొదల్కెంది. ఉదయం పది గంటల నుంచే మండే ఎండలకు మాడు పగులుతుంది. ఎండలు వేడిని భరించలేక జనాలు ఉపశమనం కోసం శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవడానికి రకాల కూల్ డ్రిరక్స్ తాగుతున్నారు. కూల్ డ్రిరక్స్ తాగితే వాటిల్లోని రసాయనాలు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కానీ ఈ కింది పానియాలు తాగితే శరీరాన్ని చల్లబరచడమే కాకుండా సూర్యుని వేడికి గాయపడ్డ చర్మానికి చికిత్స చేస్తుంది. ప్రకాశవంతమైన చర్మం కోసం నారింజ, అల్లం జ్యూస్ తాగవచ్చు. ఈ పానీయాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఖప కిరణాల నుంచి రక్షిస్తుంది. ఈ అల్లం శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. రక్త ప్రసరణను పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వేసవిలో ప్రతిచోటా లభించే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది హైడ్రేటింగ్ మాత్రమే కాకుండా ఇందులో విటమిన్లు ఎ, సి, ల్కెకోపీన్‌లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ పండు రసం చర్మాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి చర్మపు మంట, మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. పైనాపిల్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇందులో ఉండే బ్రోమెల్కెన్ అనే ఎంజ్కెమ్ చర్మ నిర్మాణాన్ని మెరుగుపరుస్తుంది. అల్లంలో ఉండే పోషకాలు చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. సిట్రస్ పండు అయిన నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. నిమ్మ, పుదీనా రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మంలో అనేక మార్పులు వస్తాయి. నిమ్మకాయకు ముఖం కాంతిని పెంచే గుణం కూడా ఉంటుంది. పుదీనాలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి మొటిమలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి.



## తలలో చెమటలు ఎక్కువగా పడుతున్నాయా..



ఎండాకాలంలో ఒంటి మీదనే కాదు చాలా మందికి తలలోంచి చెమటలు కారిపోతుంటాయి. ఇది చిన్న సమస్యగానే అనిపించినా నలుగురిలో ఉన్నప్పుడు చాలా ఇబ్బందిపెట్టేస్తుంది. తలమీద జుట్టు లేని కారణంగానో, ఎండ వల్లనో ఇలా జరుగుతుందని అనుకుంటే ఇది అన్నిసార్లు సరైంది కాకపోవచ్చు. ఎందుకంటే కొన్ని సార్లు ఇది మీ శరీరంలో లోపాలను చెప్పే సంకేతం కూడా కావచ్చు. అసలే ఎండాకాలం.. చెమటలు పట్టడం అనేది ఎంతో సహజమైన సమస్య. అయితే కొందరిలో అదే పనిగా తల లోంచి చెమటలు నీళ్లు ధార పోసినట్టుగా కారుతుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుందని చాలా మంది ఆలోచించరు. ముఖ్యమైన మీటింగ్స్ లో ఉన్నప్పుడు.. కాస్త ఎండలోకి వెళ్లినా సరే ఒంటిమీద కన్నా తలలోంచే చెమటలు వరదల్కె పారుతుంటాయి. ఇక జేబులోంచి ఖర్చీఫ్ తీసుకుని తుడుచుకోవడం తప్ప దీనికి మరో పరిష్కారం లేదు. కానీ ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకుంటే ఈ సమస్యను వెంటనే తగ్గించుకోవచ్చు. మీ తల ఎక్కువగా చెమట పడుతుంటే అది అన్ని సార్లు అంత డేంజర్ ఏమీ కాదు. కొన్ని సందర్భాల్లో మాత్రం ఇది మీ శరీరం మీకు తెలియజేసే సూచన కావచ్చు. ఎందుకంటే ఎవరికైతే బాడీలో విటమిన్ డి డెఫిషియన్సీ అధికంగా ఉంటుందో వారిలో తలంతా చెమటలతో తడిచిపోతుంటుంది. తల ఎక్కువగా చెమట పట్టడం అనేది విటమిన్ డి లోపంతో సంబంధం ఉన్న మరొక ముఖ్యమైన లక్షణం. ఒకసారి మీ విటమిన్ డి లెవెల్స్ ను చెక్ చేయించుకుంటే సరిపోతుంది. అవసరాన్ని బట్టి నాలుగు వారాల పాటు వైద్యులు సూచించే సప్లిమెంట్స్ తీసుకుంటే ఈ సమస్యకు చెక్ పెట్టినట్లే. వేసవిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు కొన్ని చిన్నపాటి పరిష్కారాలతో దీనిని పరిష్కరించవచ్చు. ఈ సమస్య ఉన్నవారు వేసవిలో ప్రతి రోజు తల స్నానం చేయడం చాలా మంచిది. తప్పకుండా ఆర్గినిక్ షాంపులను మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ప్రతి రోజు ఇలాంటి షాంపూలతో స్నానం చేయడం వల్ల జుట్టులో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అంతేకాకుండా చమట సమస్యలు రాకుండా ఉంటాయి. కాబట్టి సమ్మర్‌లో ప్రతి రోజు తల స్నానం చేయాలి. రసాయనాలు తక్కువగా ఉన్న షాంపూను ఎంచుకోండి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగారంటే..!



మండుటెండలతో జనాలు అల్లడిపోతున్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే సహజసిద్ధంగా శరీరాన్ని చల్లగా ఉంచడంలో కీరదోసకు మించిన ఆప్షన్ మరొకటి లేదు. కీర ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. కీరదోస ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీ షియం సమృద్ధిగా ఉండటం వలన, అధిక రక్తపోటుతో బాధపడేవారికి ఇది మంచి ఎంపిక. కీరదోస జ్యూస్ మంచి డీటాక్స్ డ్రిరక్‌గా కూడా పనిచేస్తుందని ఆరోగ్య నిప ుణులు అంటున్నారు. ప్రతి ఉదయం ఈ కూరగాయల జ్యూస్ తాగడం వల్ల శరీరం నుంచి అవాంఛిత వ్యర్థాలను బయటకు పంపి శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది అనేక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తుంది. ప్రతిరోజూ కీరదోస జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. బరువు కూడా త్వరగా తగ్గుతుంది. బెల్లీ ఫ్యాట్ కూడా కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటు న్నారు. ఊబకాయం ఉన్నవారికి కీరదోస జ్యూస్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ప్రతిరోజూ తినడం కూడా చాలా మంచిది. వేసవి రోజుల్లో కీరదోస జ్యూస్ తాగడం వల్ల వేడి అనుభూతిని తగ్గి, శరీరం చల్లబడుతుంది. ఇది వడదెబ్బ నుంచి రక్షిస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే దీనిలోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది మన శరీరంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పోలీసు విచారణలో విష్ణు ప్రియ

బెట్టింగ్ యాప్స్ వ్యవహారం అంతకంతకూ సీరియస్ అవుతున్న సంగతి తెలిసిందే. యాప్స్ మాయలో పడి చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు ఇప్పుడు రంగంలోకి దిగిపోయారు. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన ప్రముఖులపై దృష్టి సారించారు. వారిపై కేసులు నమోదు చేశారు. విచారణకూ పిలిచేశారు. ఈ క్రమంలో గురువారం పంజాగుట్ట పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ విష్ణుప్రియ మొత్తం పూసగుచ్చినట్లుగా వివరాలు బయటపెట్టేసింది. అదేదో సామెత చెప్పినట్లుగా ఇలా అడగ్గానే.. అలా మొత్త చెప్పేసినట్లుగా విష్ణుప్రియ పోలీసుల విచారణలో ఏ ఒక్క అంశాన్ని కూడా దాచుకోకుండా నిజాయతీగా వ్యవహరించిందన్న వాదనలు అయితే వినిపిస్తున్నాయి. తాను బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన మాట వాస్తవమేనని ఒప్పేసుకున్న విష్ణుప్రియ.. ఆ ప్రమోషన్ ద్వారా తాను భారీ ఎత్తున డబ్బు తీసుకున్నట్లుగా కూడా వెల్లడిరచింది. 15 బెట్టింగ్ యాప్స్ కు తాను ప్రమోషన్ చేసినట్లుగా ఆమె ఒప్పుకుందని సమాచారం బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కోసం తన ఇన్ స్టాగ్రాం ఖాతాను వినియోగించినట్లు విష్ణుప్రియా ఒప్పుకున్నట్లు సమాచారం. ఇక ఈ వ్యవహారంలో తనకు తెలిసిన విషయాలన్నీ చెప్పేశానన్న విష్ణుప్రియ.. అంతకుమించి తనకేమీ తెలియదని చెప్పింది. దీంతో విష్ణుప్రియ బ్యాంక్ స్టేట్ మెంట్లతో పాటు ఆమె మొబ్కెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల నోటీసుల మేరకు గురువారం ఉదయం తన న్యాయవాదిని వెంటబెట్టుకుని విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వచ్చింది. మధ్యాహ్నం లోగానే విచారణను ముగించిన పోలీసులు ఆమెను



# డిడి అభిమానులు... పట్టుబట్టి సాధించారు



సోషల్ మీడియా ప్రభావం ఏ స్థాయిలో ఉందంటే ఏకంగా ఒక సినిమా ప్రమోషన్ ఎలా ఉండాలో సూచించే స్థాయికి వెళ్ళిపోయింది. మార్చి 28 మ్యాడ్ స్క్వేర్ విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. నిన్నటి దాకా పబ్లిసిటీ పోస్టర్ల మధ్యలో నితిన్ నార్నెని పెట్టి మిగిలిన ఇద్దరు సంగీత్ శోభన్, రామ్ నితిన్ కుడి ఎడమ వైపు వచ్చేలా డిజ్కెన్ చేశారు. అయితే నితిన్ నార్నె జూనియర్ ఎన్టీఆర్ బావమరిది కాబట్టి ఆ ప్రాధాన్యం కనిపించేలా, ఫస్ట్ పార్ట్ సక్సెస్ లో కీలక పాత్ర పోషించిన డిడి అలియాస్ సంగీత్ శోభన్ ని సైడ్ చేశారని ట్విట్టర్ యువత నిరసన ప్రకటించింది. అక్కడితో ఆగకుండా ఎడిటింగ్ చేసి మరీ అతన్ని మధ్యలోకి తెచ్చింది. ఇది సితార టీమ్ కు చేరిపోయింది. ఇవాళ రిలీజ్ చేసిన పోస్టర్ సంగీత్ శోభన్ మధ్యలోకి వచ్చాడు. దీన్ని బట్టి డిడి ఫాలోయింగ్ యువతలో ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. తనద్కెన ట్కెమింగ్ కామెడీని మ్యాడ్ లో అద్భుతంగా పోషించిన డిడి మిగిలిన వాళ్ళను డామినేట్ చేసిన మాట వాస్తవం. నితిన్ నార్నె ప్రాధాన్యం ఉండొచ్చు కానీ తెరమీద ఎక్కువ శాతం నవ్వులు పూయించింది మాత్రం సంగీత్ శోభనే. మ్యాడ్ స్క్వేర్ లోనూ ఈ ముగ్గురు అల్లరి ఓ రేంజ్ లో పేలబోతోందని ఇన్ సైడ్ టాక్. ముఖ్యంగా వన్ ల్కెనర్లు థియేటర్లలో జనాలను కడుపుబ్బా నవ్వించేలా చేస్తాయని అంటున్నారు. ఒక రోజు ముందే ప్రీమియర్లు వేసే విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మ్యాడ్ కు ముందు రోజు మెయిన్ సెంటర్స్ లో స్పెషల్ షోలు వేశారు. అయితే మార్చి 27 ఎల్ 2 ఎంపురాన్, వీరధీర శూర పార్ట్ 2 ఉన్నాయి. రాబిన్ హుడ్ తో క్లాష్ ఉంది కాబట్టి ముందు రోజు రాత్రే షోలు వేస్తే పాజిటివ్ టాక్ పరంగా సోషల్ మీడియా ఉపయోగపడుతుంది. పైగా కోర్ట్ లాంటివి ఈ స్ట్రాటజీ ద్వారా బాగా లాభ పడ్డాయి. నిర్మాత నాగవంశీ దీనికి సంబంధించిన ప్రకటన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చేసే ఛాన్స్ ఉంది. మొత్తానికి అన్నయ్య సంతోష్ శోభన్ దక్కించుకోలేని పాపులారిటీ సంగీత్ శోభన్ సాధించడం విశేషమే.

# పవన్ కళ్యాణ్ కాదు జూనియర్ ఎన్టీఆరే



టాలీవుడ్ లో ప్రస్తుతమున్న వాటిలో మోస్ట్ ప్రామిసింగ్ ప్రొడక్షన్ హౌసెస్ గా చెప్పుకునే వాటిలో సితార ఎంటర్ ట్కెన్మెంట్స్ ముందు వరుసలో ఉంది. వేగంగా సినిమాలు తీయడమే కాదు సక్సెస్ రేట్ కూడా ఘనంగా కొనసాగిస్తున్న ఈ నిర్మాణ సంస్థను నిర్మాత నాగవంశీ నడిపిస్తున్న తీరు వరస హిట్లను ఇస్తోంది. మార్చి 28 మ్యాడ్ స్క్వేర్ రాబోతోంది. రాబిన్ హుడ్, ఎల్2 ఎంపురాన్, వీరధీరశూర పార్ట్ 2తో పోటీ చాలా టఫ్ ఉన్నప్పటికీ కంటెంట్ మీద నమ్మకంతో ముందుకెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో మీడియా జర్నలిస్టులతో కాకుండా సినిమాలో నటించిన హీరోతో వెరైటీ ఇంటర్వ్యూ చేశారు. అందులో కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి. సితార 50వ సినిమాకు దగ్గరలో ఉంది. ఏ బ్యానర్ కైనా ఇది చాలా ప్రతిష్టాత్మకమైన నెంబర్. అందుకే బడ్జెట్ లెక్కలు వేసుకోకుండా క్రేజీ మూవీ తీయాలని ప్లాన్ చేసుకుంటారు. ఇదే ప్రస్తావన సంగీత్ శోభన్ తీసుకొచ్చాడు. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్ ఈ ఇద్దరితో ఒకరితో మాత్రమే 50వ మూవీ తీయాల్సి వస్తే ఎవరిని ఎంచుకుంటారనేది ప్రశ్న. దానికి నాగవంశీ సమాధానమిస్తూ పవన్ ఉన్న స్థాయికి ఇకపై రాష్ట్రానికి దేశానికి ఏం చేస్తారు, ఇంకా పెద్ద పొజిషన్లకు ఎప్పుడు వెళ్తారు అని కోరుకోవాలి తప్పించి సినిమా తీయాలని కాదని, అలా ఛాయస్ పెట్టుకుంటే తారక్ కే ప్రాధాన్యం అంటూ కుండ బద్దలు కొట్టారు. నాగవంశీ చెప్పింది చాలా ప్రాక్టికల్ యాంగిల్. ఎందుకంటే పవన్ బాలన్స్ ఉన్న మూడు సినిమాలకు డేట్లు ఇవ్వడానికే ట్కెం చాలక ఇబ్బంది పడుతున్నారు. అలాంటప్పుడు కొత్త కమిట్ మెంట్స్ అంటే జరగని పని. పైగా ఇప్పుడున్న పరిస్థితుల్లో పని భారం చాలా ఎక్కువగా ఉంది.

# వివాదం లేదంటున్న బేబీ వైష్ణవి



ఆ మధ్య ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత ఎస్కెఎన్ మాట్లాడుతూ తెలుగమ్మాయిలకు అవకాశాలు ఇవ్వడం పెద్ద పొరపాటనే తరహాలో కామెంట్ చేయడం సోషల్ మీడియాలో చిన్నపాటి దుమారం రేపింది. అయన అన్నది వైష్ణవి చ్కెతన్యనని రకరకాల అర్థాలు తీసేశారు నెటిజెన్లు. దానికి కారణం లేకపోలేదు. బేబీ కాంబినేషన్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చ్కెతన్య జంటగా ఎస్కెఎన్ ఒక సినిమా ప్లాన్ చేసుకుంటే తర్వాత అదే కాంబో వేరే బ్యానర్ కు వెళ్ళిపోయింది. దీంతో ఆయన హర్ట్ అయిపోయి అలా అన్నాడనే కోణంలో అనాలిసిస్ చేశారు. తర్వాత ఆ ఉద్దేశంతో అనలేదని ఎస్కెఎన్ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా జాక్ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో వైష్ణవి చ్కెతన్య ఈ వివాదం గురించి మాట్లాడిరది. బేబీ టీమ్ తో పని చేయడం గొప్ప ఎక్స్ పీరియన్స్ అని, దురదృష్టవశాత్తు ఆ ప్రాజెక్టు ముందుకెళ్లలేదు తప్పించి ఎస్కెఎన్ ఎవరిని అన్నారో తెలియదని, ఆ మాటకొస్తే దాని గురించి వివరణ ఇస్తూ ఆయన వీడియో విడుదల చేసింది గుర్తు చేసింది. ఏద్కెతేనేం మొత్తానికి కాంట్రావర్సి ఇక్కడితో ఆగిందని చెప్పాలి. అయినా ఇండస్ట్రీలో తరచుగా ఇలాంటి మార్పులు చేర్పులు సహజమే. ఒక జంట సంస్థ మారడానికి రకరకాల కారణాలు ఉండొచ్చు. అవన్నీ బయటికి రావు. రానప్పుడే ఊహాజనిత కథనాలు చక్కర్లు కొడతాయి. ఇక వైష్ణవి చ్కెతన్యకు జాక్ సక్సెస్ చాలా ముఖ్యం. ఎందుకంటే బేబీ తీసుకొచ్చిన ఇమేజ్ నిలబెట్టుకోవాలంటే హిట్లు పడాలి. ఆశిష్ తో చేసిన లవ్ మీ ఇఫ్ యు డేర్ దారుణంగా పోయింది. తర్వాత చేస్తున్న సినిమా జాకే. సిద్దు జొన్నలగడ్డ లాంటి క్రేజీ హీరోతో డ్యూయల్ రోల్ చేసే ఛాన్స్ దక్కడం మాములు విషయం కాదు. వర్కౌట్ అయితే మంచి ఆఫర్లు తలుపు తడతాయి. ఇంకా టయర్ 1, 2 హీరోల దృష్టిలో పడని ఈ బేబీ భామకు జాక్ ఇవ్వబోయే బ్రేక్ ఎలా ఉంటుందో చూడాలి. తన డెబ్యూకి భిన్నంగా మంచి లవబుల్ పాత్ర దక్కిందని చెబుతున్న వైష్ణవి చ్కెతన్య ఇందులోనూ పెర్ఫార్మన్స్ డిమాండ్ చేసే క్యారెక్టరే దక్కిందట.

# ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారీ మార్పు!




ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) మూడో దశ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. దీనికి ముందు ఏప్రిల్‌లో ఈ అంశంపై ఐసిసి సమావేశం జరగబోతోంది. ఇందులో బోనస్ పాయింట్లు ఇచ్చే ప్రతిపాదనపై చర్చించవచ్చు. ఇప్పటివరకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రెండు దశలు పూర్తయ్యాయి. రెండో సీజన్ ఫైనల్ ఇంకా జరగనప్పటికీ టైటిల్ మ్యాచ్ ఏ జట్ల మధ్య జరగాలనేది ఖరారైంది. జూన్‌లో ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా మధ్య టైటిల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా.. జూన్ నుంచి ప్రారంభం కానున్న కొత్త సీజన్ కోసం ఐసీసీ సన్నాహాలు ప్రారంభించింది. పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న జట్లకు కూడా ముందుకు వెళ్లేందుకు వీలుగా, ఏ జట్టుకైనా బోనస్ పాయింట్లు ఇవ్వవచ్చా అనే అంశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) మూడో దశ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. దీనికి ముందు ఏప్రిల్‌లో ఈ అంశంపై ఐసిసి సమావేశం జరగబోతోంది. ఇందులో బోనస్ పాయింట్లు ఇచ్చే ప్రతిపాదనపై చర్చించవచ్చు. టైటిల్ మూడవ దశ అప్పుడు ప్రారంభమవుతుంది. జూన్‌లో భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ ఎప్పుడు జరగనుంది. ప్రస్తుతం టెస్టు మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు 12 పాయింట్లు లభిస్తాయి. మ్యాచ్ టై అయితే, రెండు జట్లకు చెరో ఆరు పాయింట్లు, డ్రా అయితే నాలుగు పాయింట్లు ఇస్తారు. ఇంతలో ఒక జట్టు భారీ తేడాతో గెలిస్తే లేదా ఇన్నింగ్స్‌లో గెలిస్తే అది మునుపటిలా నిర్దేశించిన పాయింట్లను పొందడమే కాకుండా, బోనస్ పాయింట్లను కూడా ఇవ్వవచ్చని టెలిగ్రాఫ్‌ని ఉటంకిస్తూ ఒక ర్నీ నివేదిక పేర్కొంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి)లో బోనస్ పాయింట్లు ఇవ్వాలనే డిమాండ్ 2019లో ప్రారంభమైనప్పుడు మొదట పెరిగింది. అప్పటి నుండి ఒక జట్టు తన ప్రత్యర్థిని ఇన్నింగ్స్ తేడాతో ఓడిరచినట్లయితే, అది అదనపు పాయింట్లను పొందాలనే వాదన ఉంది. ప్రస్తుతం పెద్ద, చిన్న విజయాల మధ్య తేడా లేదు. ఇది జట్లకు అదనపు అంచుని ఇవ్వదు. ఈ ప్రతిపాదన ఇంకా అధికారికంగా ఆమోదం పొందనప్పటికీ ఏప్రిల్‌లో జరిగే ఐసిసి సమావేశంలో సభ్యులందరూ అంగీకరిస్తే, జూన్‌లో ప్రారంభమయ్యే మొదటి టెస్ట్ సిరీస్ నుండి దీనిని అమలు చేయవచ్చని భావిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయిన తర్వాత ఇన్నింగ్స్ తేడాతో మ్యాచ్‌ను గెలిస్తే, ఇది జట్లకు ముందుకు వెళ్లేందుకు మరో అవకాశం ఇస్తుంది.

# ఐపీఎల్ 2025 కోసం అంపైర్లను ప్రకటించిన బీసీసీఐ!



ఐపీఎల్ కొత్త సీజన్ కోసం అంపైర్ ప్యానెల్‌ను ప్రకటించారు. ఈసారి ఏడుగురు కొత్త భారతీయ అంపైర్లకు అవకాశం ఇచ్చారు. ఈ అంపైర్లలో స్వరూపానంద్ కన్నూర్, అభిజీత్ భట్టాచార్య, పరాశర్ జోషి, అనిష్ సహస్రబుద్ధే, కేయూర్ కేల్కర్, కౌశిక్ గాంధీ, అభిజిత్ బెంగ్రీ ఉన్నారు. వీరితో పాటు అనుభవజ్ఞులైన అంపైర్లు ఎస్. రవి, జఖ నందన్‌రీరీ 2025లో అంపైర్ల మెంటార్‌లుగా నియమించబడ్డారు. రీరీ 2025 మార్చి 22 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో వర్సెస్ జదీ మధ్య జరుగుతుంది. ఐపీఎల్ వంటి హై ప్రొఫైల్, ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లలో కొత్త అంపైర్లకు ఇవ్వడం వల్ల వారికి విలువైన అనుభవం లభిస్తుందని బీసీసీఐ విశ్వసిస్తుంది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం.. తమిళనాడు మాజీ క్రికెటర్ కౌశిక్ గాంధీ ఈ ప్యానెల్‌లో చేర్చబడ్డారు. అతను 34 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. ఇది అంపైర్‌గా అతని రెండవ సీజన్ అవుతుంది. అయితే అతను ఇప్పటికే మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లు, మహిళల ప్రీమియర్ లీగ్‌లలో అంపైరింగ్ చేస్తున్నారు. అతని ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ఈసారి అంతర్జాతీయ అంపైర్లలో శ్రీలంకకు చెందిన కుమార్ ధర్మసేన ఐపీఎల్ మ్యాచ్‌లలో అంపైరింగ్ చేయడం కనిపించదు. దీనితో పాటు ఐపీఎల్ 2024లో అంపైరింగ్ చేయనున్న అనిల్ చౌదరి కూడా ఈసారి కనిపించడు. అనిల్ చౌదరి టీవీ వ్యాఖ్యానం వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఆయన కామెంటరీ బాక్స్‌లో కనిపిస్తారు. ఈసారి తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్‌లో అంపైరింగ్ చేయనున్నాడు. ఇటీవల యుపీసీఏ (ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్) ఐపీఎల్ 2025లో తన్మయ్‌కు అంపైరింగ్ బాధ్యతను అప్పగించినట్లు ప్రకటించింది.

# ఐపీఎల్ అభిమానులకు బ్యాడ్ న్యూస్..




ఐపీఎల్ 2025 ప్రారంభ వేడుక మార్చి 22న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. కానీ అభిమానులకు బ్యాడ్ న్యూస్ అని నివేదికలు చెబుతున్నాయి. ఐపీఎల్ తొలి మ్యాచ్ రద్దు కావొచ్చు. మార్చి 22న కోల్‌కతాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ప్రారంభ మ్యాచ్‌కు ముందు ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకను నిర్వహించనున్నారు. అయితే మ్యాచ్ రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. పంజాబీ గాయకుడు కరణ్ ఔజ్లా, బాలీవుడ్ గాయని శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ రీరీ 2025 ప్రారంభ వేడుకలో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ అధికారికంగా ప్రకటించింది. టాస్‌కు 1 గంట ముందు సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. అయితే వర్షం కురిసే అవకాశం ఉండటంతో అభిమానుల్లో ఆందోళన పెరిగింది. వర్షం పడితే మ్యాచ్ (కేకేఆర్ వర్సెస్ ఆర్‌సీబీ 1వ మ్యాచ్) మాత్రమే కాదు.. ఓపెనింగ్ వేడుక కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. కోల్‌కతాలోని వాతావరణ శాఖ మార్చి 20 నుంచి 22 వరకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంటే ఇక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ వెబ్‌సైట్ ప్రకారం మార్చి 22న రోజంతా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉదయం 10 గంటలకు వర్షం కురిసే అవకాశం 70 శాతం కాగా, మ్యాచ్ జరిగే సమయానికి దాని సంభావ్యత 40 శాతానికి తగ్గుతుంది. కోల్‌కతాలో శనివారం వర్షం కురిసే అవకాశం ఉండటంతో మ్యాచ్ రద్దు లేదా ఓవర్లు కట్ అయ్యే ప్రమాదం ఉంది. మ్యాచ్‌కు ముందు వర్షం కురిస్తే మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు వేచి చూడొచ్చు కానీ అలాంటి పరిస్థితుల్లో ప్రారంభోత్సవం నిర్వహించడం కష్టమే. మధ్యాహ్నం కూడా వర్షం కురిస్తే మైదానంలో వేడుకలకు సిబ్బంది శ్రమ రెట్టింపు

# ఐపిఎల్‌లో రెండు కొత్త రూల్స్

## బంతిపై లాలాజలం పూయవచ్చు



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 శనివారం నుంచి ప్రారంభం కానుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు గురువారం 10జట్ల కెప్టెన్లలో బిసిసిఐ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బిసిసిఐ బౌలర్లకు శుభవార్త తెలిపింది. లాలాజలం వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే పలు కీలక నిర్ణయాలను కెప్టెన్లకు వివరించింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో బంతిని మెరిసేందుకు లాలాజలం వాడడాన్ని ఐసిసి నిషేధించింది. బిసిసిఐ సైతం ఐపిఎల్‌లోనూ ఈ నిషేధాన్ని అమలు చేసింది. ప్రస్తుతం కరోనా ముప్పు ఏమీ లేదని.. నిషేధం ఎత్తివేసినా ఇబ్బంది లేదని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. అలాగే, కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత రెండోబాల్‌ను ఇవ్వనుంది. రాత్రిపూట జరిగే ఈ మ్యాచ్‌పై పడే మంచు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ రూల్‌ని తీసుకువచ్చింది. అయితే, బంతి మార్పుపై అంపైర్ల నిర్ణయానికే వదిలివేసింది. బంతిని మారుస్తారా? లేదా? అన్నది అంపైర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంచు ప్రభావం ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రూల్ రాత్రి మ్యాచులకు మాత్రమే వర్తించనుంది. ఐపిఎల్ సీజన్-18 ఈ నెల 22న డిఫెండిరగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలిమ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. టోర్నీలో మొత్తం పది జట్లు పాల్గొంటాయి. 65 రోజులపాటు 13 వేదికల్లో 74 మ్యాచులు జరగనున్నాయి. ఇందులో 70 లీగ్ మ్యాచులు, నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉంటాయి. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచులకు హైదరా బాద్ ఆతిథ్యం ఇవ్వనుండగా.. క్వాలిఫయర్-2, ఫైనల్‌కు కోల్‌కతాలో జరగనున్నాయి. మే 25న ఐపిఎల్ సీజన్-18 టైటిల్ సంగ్రామం ఈడెన్ గార్డెన్‌లోనే జరగనుంది.

# టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా..

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు సత్తా చాటారు. యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెట్టుకోగా.. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన తాజా బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బౌలర్ల ర్యాకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోరు 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచులేమీ ఆడకపోవడంతో స్థానాలు మారలేదు.

